క్లుప్తంగా

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడ అర్బన్ : ఏప్రిల్ 5న సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్‌సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గీతకార్మికుల హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, నాయకులు మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, సైదులు, ఐద్వా నాయకులు గాదె పద్మ, మంగారెడ్డి, సైదమ్మ, అయ్యూబ్, రాంచంద్రు, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించాలి

కొండమల్లేపల్లి : ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ కొత్త అఖిల్ ఆదివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయాల్లో ఆర్టీసీ బస్ సర్వీసులను పెంచాలని కోరారు. తాగునీరు, ఫస్ట్‌ఎయిడ్ సెంటర్, డెస్క్ బెంచి తదితర వసతులు కల్పించాలని పేర్కొన్నారు.

కొండమల్లేపల్లి సీఐగా శ్రీనివాసులు



కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి సీఐగా శ్రీనివాసులు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. దేవరకొండ సీఐగా పని చేసిన ఆయన బదిలీపై కొండమల్లేపల్లికి వచ్చారు. ఇక్కడ సీఐగా పని చేసిన రవీందర్ రాచకొండ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారంతో పని చేయనున్నట్లు తెలిపారు.

దేవరకొండ సీఐ బదిలీ

దేవరకొండ : దేవరకొండ సీఐ శ్రీనివాసులు కొండమల్లేపల్లికి బదిలీ అయ్యారు. శ్రీనివాసులు తొమ్మిది నెలల కిందట హైదరాబాద్ నుంచి దేవరకొండకు సీఐగా బదిలీపై వచ్చారు. కేవలం తొమ్మిది నెలలు మాత్రమే దేవరకొండ సీఐగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆదివారం ఆయన బదిలీపై కొండమల్లేపల్లి సర్కిల్‌కు సీఐగా వెళ్లారు. ఆయన స్థానంలో నూతన సీఐ బాధ్యతలు చేపట్టాల్సి ఉంది.

15 నుంచి గీత కార్మికుల పాదయాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న పుల్లయ్య

వేములపల్లి : కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 15 నుంచి 21 వరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో పాదయాత్ర చేపడుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వేములకొండ పుల్లయ్య అన్నారు. ఆదివారం కామేపల్లి గ్రామంలో పాదయాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పాదయాత్ర కార్యక్రమంలో ప్రతి ఒక్క కల్లు గీత కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్తార్ లింగస్వామి, కాసాన సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత పోలీస్ స్టేషన్‌లో ఉప్పలమ్మ పండుగ



పూజలు చేస్తున్న సీఐ నాగరాజు, ఎస్ఐ రాంబాబు, నాయకులు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో విజయపురి నార్త్ పైలాన్‌లోని పాత పోలీస్ స్టేషన్‌లో ఆనవాయితీగా వస్తున్న ఉప్పలమ్మ పండుగను ఆదివారం పోలీసులు ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ సీఐ నాగరాజు, విజయపురినార్త్ ఎస్ఐ రాంబాబు, పెద్దవూర, తిరుమలగిరి తదితర పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు బ్రహ్మానందరెడ్డి, రమేష్‌జీ, రామకృష్ణ, మోహన్‌నాయక్, రాజాప్రసాద్ పాల్గొన్నారు.

కౌలు రైతుల కన్నీళ్లు!

- పెట్టుబడి సాయం, బ్యాంకు రుణాలు అందక ఇబ్బందులు
- బయట అధిక వడ్డీకి అప్పులు తెస్తూ పంటలు సాగుచేస్తున్న వైనం
- ప్రతీ సీజన్‌లో ఇదే దుస్థితి
- పట్టించుకోని పాలకులు



పొలం దున్నుతున్న కౌలు రైతు (ఫైల్)

హాలియా: తాతల కాలం నుంచి వ్యవసాయాన్నే నమ్ముకున్నారు. పంటలు పండించినా రైతుగా పరిగణించడం లేదు. ప్రభుత్వం నుంచి పైసా సాయం అందదు. సొంత భూములు లేక కౌలుపై ఆధారపడి జీవిస్తున్న కౌలు రైతుల జీవితాలు దుర్భరంగా మారాయి. నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 1.56 లక్షల మంది రైతులు ఉండగా, అందులో కౌలు రైతులు సుమారు 16వేల మందికి పైగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు పట్టణ ప్రాంతాలకు వెళ్లి స్థిరపడుతుండగా, గ్రామాల్లో వారికి చెందిన వ్యవసాయ భూములను కౌలుకు ఇస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే ఏ పథకాలు కూడా కౌలు రైతులకు వర్తించడం లేదు. సర్కార్ ఇస్తున్న రైతుబంధు సాయం కూడా భూయజమానులకే చేరుతోంది. బ్యాంకు రుణాలు, సబ్సిడీ విత్తనాలు ఏవీ వర్తించవు. చివరకు పంటసాగు చేయగా వచ్చిన దిగుబడిని అమ్ముకోవాలన్నా ఇతర రైతుల పేరుమీద కాంటా చేయించి డబ్బులు వారి ఖాతాలో జమైన తర్వాత బతిమాలి తీసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. వ్యవసాయం తప్ప ఇతర పనులు తెలియని కౌలు రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంట అమ్మగా వచ్చిన డబ్బులు, కౌలు కోసం చేసిన అప్పులు, వడ్డీలకే సరిపోతుంది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన కౌలు రైతులను పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది.

ఆన్‌లైన్ ఆశలు ఆవిరి..

తెలంగాణ ప్రభుత్వం కొంతకాలంగా భూములన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేసి ధరణి పోర్టల్‌లో పూర్తి వివరాలను నిక్షిప్తం చేసింది. కొత్తగా జారీచేసిన డిజిటల్ పాసుపుస్తకాలతో పట్టాదారు పేరు మినహా ఇతర కాలం ఎక్కడా లేదు. దీంతో కౌలు రైతుల గుర్తింపునకు శాశ్వతంగా అడ్డుకట్ట వేసినట్లు అయ్యింది.

పెరుగుతున్న పెట్టుబడులు..

రోజురోజుకూ పంటల పెట్టుబడి, ఖర్చులు పెరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి సహకారం పొందుతున్న రైతులకే గిట్టుబాటు కావడంలేదని ఆందోళన చెందుతున్నారు. ఇక కౌలు రైతుల పరిస్థితి వర్ణనాతీతం. రెక్కల కష్టం కూడా మిగిలే పరిస్థితి లేకుండా పోయింది. ఎకరంలో పత్తి సాగుకు రూ. 20వేలు, వరికి రూ. 25వేల వరకు ఖర్చు అవుతోంది. కౌలు డబ్బులు, విత్తనాలు, ఎరువులకే అధిక పెట్టుబడి అవుతోంది. కుటుంబమంతా చేసిన కష్టం ఎందుకూ కొరగాకుండా పోతుంది.

బ్యాంకు రుణాలు ఇవ్వాలి



వ్యవసాయం తప్ప వేరే ఏమీ చేయలేక భూమి కౌలు తీసుకుని పంటలు పండిస్తున్నాను. రైతులకు ఇచ్చినట్లుగా రైతుబంధు, బ్యాంకు రుణాలు, సబ్సిడీ విత్తనాలను కూడా కౌలు రైతులకు ఇవ్వాలి. కౌలు రైతు పేరిట పంటలు కొనుగోలు చేయాలి.

– నల్లబోతు ఆంజనేయులు, కౌలు రైతు, ఇబ్రహీంపేట

గుర్తింపు కార్డులు అందించాలి



ప్రభుత్వం కౌలు రైతుల వివరాలు పూర్తిగా సేకరించి గుర్తింపు కార్డులివ్వాలి. బ్యాంకుల ద్వారా రుణాలు, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందజేయాలి. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.

– చిట్టిమల్ల రమేష్, కౌలు రైతు, ఇబ్రహీంపేట

వేంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలి



స్వామి వారి రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, తదితరులు

చింతపల్లి : ప్రతి ఒక్కరూ వేంకటేశ్వరస్వామి అనుగ్రహం పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గొడుకొండ్ల గ్రామంలో అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 4,805 ఆలయాల్లో దూప, దీప నైవేద్యం కోసం పూజారులకు రూ.6వేలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా రూ.10లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటి హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, ఎంపీపీ కొండూరు భవాని, సర్పంచ్ కొండూరు శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ జగదీశ్వర్, కాశగోని యాదయ్య, మాస భాస్కర్, అండేకార్ హరిప్రసాద్, బాదేపల్లి నిరంజన్, బాదేపల్లి పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలునాయక్ ప్రత్యేక పూజలు

శ్రీ పద్మావతి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని, అంగిరేకుల నాగభూషణం, దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



మాట్లాడుతున్న డాక్టర్ శరత్‌చంద్రారెడ్డి

నాగార్జునసాగర్ : నాగరిక సమాజంలో నిరంతరం మానసిక ఒత్తిడితో సతమతమవుతున్న మానవాళి మానసిక ప్రశాంతతకు దివ్య ఔషధం ధ్యానమని సీనియర్ ప్రిసెప్టర్ మెడికోవర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శరత్‌చంద్రారెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్‌లోని ఆదివారం నిర్వహించిన శ్రీరామచంద్ర మిషన్ 43వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శాస్త్రీయ పరిశోధనలు, పద్ధతుల ద్వారా లాలాజీ, చారిజీ, దాజీ గురు పరంపరలో మూడుతరాల అనుభవాలను జోడించి, శాస్త్రీయమైన ధ్యానాన్ని మానసిక ప్రశాంతతకు, ఆరోగ్యానికి ఉన్నతమైన ఆలోచనలకు వినూతనంగా రామచంద్రమిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ధ్యానయోగాన్ని సమాజానికి అందిస్తుందని తెలిపారు. భారతీయ సంస్కృతిలో ధ్యానం ఒక భాగమని, ధృడసంకల్పానికి, వినూత్నమైన ఆధ్యాత్మికతకు లోతైన అంతఃకరణ శుద్ధికి నూతన ఆవిష్కరణలకు ధ్యానం అవసరమని డాక్టర్ శరత్‌చంద్రారెడ్డి తెలిపారు. రామచంద్రమిషన్ 43ఏళ్లుగా ధ్యానులకు ధ్యాన ఆధ్యాత్మిక సేవలందిస్తుందని జోనల్ కోఆర్డినేటర్ గురునాథరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మొదట స్టేట్‌కోఆర్డినేటర్ , నాగార్జునసాగర్ ఇన్‌చార్జ్ సత్యేంద్ర ప్రకాశ్ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపట్టిన యోగా, ప్రాణాయామ ధ్యానాన్ని కుల, మత, వర్గ ప్రాంతాలకతీతంగా అంతర్జాతీయంగా ధ్యాన విజ్ఞానాన్ని అందించడమే రామచంద్రమిషన్ లక్ష్యమన్నారు. కోఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మానసికంగా, శారీరకంగా భావోద్వేగ పరంగా అన్నింటిని అదిగమించడానికి ధ్యానమొక్కటే నివారణోపాయమన్నారు. తెలంగాణ ఆంధ్రప్రాంతాలలోని వివిధ జిల్లాల నుంచి 400మంది ధ్యానులు పాల్గొన్నారు. అనంతరం బుద్ధవనం, నాగార్జునకొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించారు.

ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎండగట్టాలి



హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

నాగార్జునసాగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీతో చేయి చేయి కలపాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలోని ఐదో వార్డులో ప్రతి ఇంటికి పోస్టర్ అంటిస్తూ జోడో యాత్రను ప్రారంభించి మాట్లాడారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు ప్రజలంతా నడుము బిగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల అప్పు మాఫీ చేస్తుందని, ధరణిపోర్టల్‌ను రద్దు చేస్తుందని తెలిపారు. పైలాన్‌కాలనీలో రాత్రి వరకు కొనసాగిన యాత్రలో జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రాజారమేశ్‌యాదవ్, పెద్దవూర మాజీ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్, కౌన్సిలర్ మోహన్‌రావు, వినోద్, శంకర్, అప్పారావు, రంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కిచెన్ షెడ్డు ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని రాజవరం శివారులోని మల్లప్పాయ శివాలయం వద్ద ఉన్న కిచెన్ షెడ్డును ఫారెస్ట్ అధికారులు ఆదివారం మధ్యాహ్నం ధ్వంసం చేశారు. అందులో ఉన్న వంట సామగ్రి, బియ్యం ధ్వంసమైనట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఇటీవల కొంత కాలం నుంచి దేవాలయానికి వచ్చే భక్తుల కోసం ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే దేవాలయ కమిటీ నిర్వాహకులు ఈ షెడ్డును ఏర్పాటు చేశారు. షెడ్డును కూల్చివేయడంతో ఫారెస్ట్ అధికారులకు వ్యతిరేకంగా నేడు మండల కేంద్రంలో సుమారు 500 మందితో ధర్నా నిర్వహించనున్నట్లు దేవస్థాన చైర్మన్ బొల్లేపల్లి రమణరాజు తెలిపారు.



ధ్వంసమైన షెడ్డు

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ లక్ష్మి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ

మాడుగులపల్లి : మండలంలోని పాములపాడు గ్రామంలో రూ.10 లక్షల పంచాయతీ అభివృద్ధి నిధులతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ లక్ష్మీనరేందర్‌రెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధికి అన్నివిధాలా అండగా ఉంటున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల మృతిచెందిన గ్రామస్తురాలు శేసగాని పార్వతమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు, మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్య, నాయకులు యాతం మట్టారెడ్డి, మామిడి సైదులు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు నరేష్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళలను సన్మానిస్తున్న బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరిత

మిర్యాలగూడ టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీజేపీ రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత అన్నారు. ఆదివారం పట్టణంలోని కేఎల్ఎన్ బాలిక జూనియర్ కళాశాలలో సరిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా షీటీం ఏఎస్ఐ తబిత, కానిస్టేబుల్ ఆదిలక్ష్మి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యప్రభ, న్యాయవాది శ్రీదేవి, రిటైర్డ్ టీచర్ భాగ్యలక్ష్మి, లయన్స్ క్లబ్ మౌనిక, జనసేన జాతీయ కార్యదర్శి మాలతి, ఐఐటీ ర్యాంకర్ మౌనికలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, ఇన్‌చార్జ్ రతన్ సింగ్ నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సీతారాంరెడ్డి, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు శేఖర్, మీడియా ఇన్‌చార్జ్ రవికుమార్, మహిళా నాయకురాళ్లు రేణుక, యాదమ్మ, భాగ్యమ్మ, అరుణ, లక్ష్మి పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి



సీపీఆర్‌పై గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పిస్తున్న కామినేని వైద్యులు ఎంఎం.బేగ్

మిర్యాలగూడ అర్బన్ : మారిన ఆహారపు అలవాట్లు, మనుషుల జీవన విధానంతో ఇటీవల గుండె జబ్బులు అధికంగా వస్తున్నాయని, గ్రామీణ వైద్యులు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని హైదరాబద్ కామినేని ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ ఎంఎ బేగ్ అన్నారు. ఆదివారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు నిర్వహించిన సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుండె సమస్యతో వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ చేస్తే బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం సీపీఆర్ చేసే విధానంపై డెమో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందనకంటి ద్రోణాచారి, మచ్చ లక్ష్మణ్, ఈసీ మెంబర్ మునీర్, హుస్సేన్, రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ జాతర

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలో కొలువైన పొలిమేర ముత్యాలమ్మ జాతరను భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డిలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నాగుల్ మీరా, మండల నాయకులు గోపి, షేక్ రఫీ, బైరం సంపత్, దత్తునాయక్, పరంగి సురేష్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కర్నాటి సురేష్

దేవరకొండ : భారతీయ జనతా పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీని మరింత పటిష్టపర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్వశక్తి కరణ్ అభియాన్‌ను ఈనెల 14వ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14న దేవరకొండ అసెంబ్లీ స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా మండల పార్టీ అధ్యక్షుడు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, సహ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా, అంకూరి నర్సింహా, ఏటి.కృష్ణ, అంజయ్య, వస్కుల సుధాకర్, పగిళ్ల సాగర్, జిల్లా భాస్కర్ పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న సురేష్‌గౌడ్

దేవరకొండ : మండల పరిధిలోని తాటికోల్ గ్రామంలో రామాలయం నిర్మాణానికి దేవరకొండ జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్ ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఖర్చులతో దేవాలయ నిర్మాణానికి పూనుకున్నట్లు ఆయన తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సహకారంతో తాటికోల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరి గిరి, సామల రవిగౌడ్, కాటంగౌడ్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, కృష్ణ, బాలయ్య, పాల్గొన్నారు.

ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించొద్దు

నల్లగొండ రూరల్ : ఫీజుల పేరిట విద్యార్థులను మానసిక వేదనకు గురి చేయొద్దని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను ఫీజుల కోసం వేధిస్తున్నారని ఆరోపించారు. ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే అందుకు కళాశాలల యాజమాన్యాలే బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కర్నాటి యాదగిరి, కారింగు నరేష్, యాదగిరి, రామన్న, ప్రకాష్, శరత్, సందీప్, మల్లేష్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా



ఉపేందర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భగత్

త్రిపురారం : మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన ఫొటో గ్రాఫర్ కాడబోయిన ఉపేందర్ ఇటీవల బైక్ ప్రమాదంలో కుడి కాలు విరిగింది. దీంతో సమాచారం తెలుసుకున్న సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ ఆదివారం ఉపేందర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఉపేందర్ కాలు ఆపరేషన్‌కు అయ్యే ఖర్చును భరించి ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, రామచంద్రయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ గ్రామ సభ



మాట్లాడుతున్న సర్పంచ్ కొండల్‌రెడ్డి

చందంపేట : మండలంలోని గాగిళ్లాపురంలో 2019–2020 వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి ఆదివారం గాగిళ్లాపురంలో గ్రామ సభ నిర్వహించారు. అయితే ఇందులో 2020లో జరిగిన ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించి ఒక్కో లబ్ధిదారునికి రూ.3 290 ప్రభుత్వం ఇంకుడు గుంతలు చేసుకున్న వారికి నగదు మంజూరు చేసింది. అయితే దీనికి గుత్తేదారుగా ఉన్న వ్యక్తి ఆ డబ్బులను లబ్ధిదారులకు ఇవ్వకుండా అతనే కాజేసినట్లు ఉపాధి హామీ తనిఖీ బృందం పేర్కొంది. దాదాపు 57 గుంతలను లబ్ధిదారులకు అందించకుండా తంగెళ్ల రామకృష్ణారెడ్డి ఖాతాకు బదిలీ అయ్యింది. లబ్ధిదారులకు నగదును ఇవ్వకపోవడంతో వారు గ్రామ కార్యదర్శి సదరు కాంట్రాక్ట్‌ను ప్రశ్నించగా రెండు రోజుల్లో డబ్బులు ఇచ్చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ భూపాల్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ డీఆర్‌పీ గురువయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

నల్లగొండ టూటౌన్ : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీజేపీని బూత్ స్థాయిలో పటిష్ట పర్చాలని బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ ఆర్. ప్రదీప్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన నల్లగొండ నియోజకవర్గ బూత్ స్వశక్తి కరణ్, శక్తి కేంద్రాల వర్క్‌షాపులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి శక్తి కేంద్రం పరిధిలో స్వల్పకాలిక విస్తారకులను నియమించి పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



సల్కునూరులో స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

వేములపల్లి : మండలంలోని సల్కునూరు గ్రామంలో స్వయంభూగా కొలువై ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పది రోజులుగా గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారి ఊరేగింపుగా బయలుదేరి ఆదివారం గ్రామంలో గ్రామోత్సవం(డేగాట)ను పలు కోలాట బృందాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశమంతటా ఒక రోజు హోలీ జరిగితే ఇక్కడ మాత్రం ఆదివారం హోలీ సంబురాల్లో మునిగి తేలారు. ఆదివారం సాయంత్రం పుష్పయాగం, ఏకాంత సేవలు, ఆరగింపు, హారతితో జాతర ముగిసింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చాడా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపీటీసీ గడ్డం రాములమ్మవెంకన్న, ఉపసర్పంచ్ నాగమణి సైదులు, మాజీ సర్పంచ్ తమ్మడబోయిన రామన్న, నాయకులు అనంతుల మోహన్‌రెడ్డి, బచ్చలకూరి శోభన్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నిడమనూరు : స్థానిక నిర్మల హైస్కూల్‌లో 1997–98వ సంవత్సరంలో పదో తరగతి చదువకుని ఈ ఏ డాది 25ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒక్క చోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ గురువులను తలుచుకున్నారు. నాటి ఉపాధ్యాయులు యాదగిరిరెడ్డి, విజయ లక్ష్మి, వెంకటేశంలు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యాదగిరి, సత్యనారాయణ, కోటయ్య, వేణు గోపాల్, సుమలత, జ్యోతి, శ్రీలత కళ్యాణి పాల్గొన్నారు.